
# గోదారి-భద్రాద్రి

వేమకోటి సీతారామశాస్త్రి *



"ఏమిటమ్మా సుశీలా ఆలస్యమై పోయిందా! నేను రావడం?" అడిగింది గోదావరమ్మగారు. హడావిడిగా వంటింట్లో నీళ్లబిందె దించి.

"లేదండీ! సకాలంలో తెస్తునే వచ్చారు. ఇంకా రెండు నిమిషాలలో ప్రారంభం కాబోతోంది" అంది పీట తెచ్చివేస్తూ సుశీల.

"చూడమ్మా ప్రారంభ మయిపోయిందో ఏమో. అబ్బాయి లేడా! ఇవాళ శలవే కదా..." అంది టేబిలు మీద గడియారం కేసి చూస్తూ ఆత్రుతగా. సుశీల ఆమె తొందరకు నవ్వుకుంది.

"బజారు వెళ్లారాయన; అయినా మీరు రానిదే కల్యాణం ప్రారంభించరు కదండీ ప్రతి సంవత్సరం లాగే." అంది నవ్వి రేడియో ట్యూన్ చేస్తూ.

ఆ రోజు చైత్ర శుద్ధ నవమి. శ్రీరామ నవమి... ఉదయం రేడియోలో భద్రాద్రి సీతారాముల కల్యాణం ప్రసారం చేస్తున్నారు.

గోదావరమ్మ భక్తిపారవశ్యంతో తన్మయురాలై చేతులు జోడించి, కల్యాణరాముని మనసులోనే కీర్తిస్తూ ఒక్కొక్క ఘట్టం వింటోంది. ఏభై అయిదేళ్ళు దాటి కష్టాల అనుభవాలతో ముడుతలు పడిన నుదురు, వడిలిన శరీరం నోటి మంచితనం, ఎంతటి కష్టాల నయినా తనలో ఇముడ్చుకొని చిరునవ్వు నవ్వగలిగే వ్యక్తిత్వం, ఇవన్నీ కలిపితే గోదావరమ్మగారు అవుతుంది.

"కల్యాణరామా! కోదండరామా! ... సీతారామ..." ప్రయోక్త గంభీరస్వరంతో, రేడియోలో రామచంద్రుని కీర్తిస్తూ వుంటే గోదావరమ్మ కళ్లలో గోదావరిలా కన్నీళ్ళు; అందులోనే సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న సమేతుడయిన కల్యాణ రాముడు కన్పిస్తున్నాడు.

సుశీల ప్రతీ సంవత్సరం లాగే ఆశ్చర్య పోయింది. సుమారు రెండు సంవత్సరాలుగా ఆమె ఆ దృశ్యం చూడడానికి అలవాటు పడిపోయింది. తలంబ్రాల తతంగం పూర్తయిపోయింది, సీతారామ కల్యాణంతా మరికొంతసేపటికి ...

"మంగళం కోసలేంద్రాయ
మహనీయ గుణాబ్ధయే
చక్రవర్తి తనూజాయ
సార్వభౌమాయ మంగళమ్."


మంగళహారతితో రేడియోలో కార్యక్రమం ముగిసింది. పొంగుతో కళ్లు తుడుచుకుంది గోదావరమ్మ.

వీధి ద్వారానికి చేరబడి రేడియో వింటూ గోదావరమ్మ గార్ని చూస్తున్న చైతన్య కళ్ళు చెమర్చాయి. లోపలికి వచ్చాడు. గోదావరమ్మ కన్నీళ్ళు తుడుచుకుని నవ్వు ముఖంతో...

"అబ్బాయ్ నువ్వు విన్నావా బాబూ. ఎంత భక్తిగా జరిగిందో నా సీతారాముని కల్యాణం" అంది.

"ఆఁ విన్నానండి..." అన్నాడు చైతన్య. బయట ఎండ— ఆకాశంలో చైత్ర ధూళి రేగుతోంది. సుశీల గాజు గ్లాసుతో మజ్జిగ తీసుకు వచ్చింది.

ఇట్టేమాయం!
నోట్లోకరిగిపోయేమధురమైన గులాబ్ జామ్‌లు!



ఆర్కే
ఇన్‌స్టెంట్ జామూన్ మిక్స్
ఇన్‌స్టెంట్ వడై మిక్స్, ఇడ్లీ మిక్స్ మరియు దోసె మిక్స్




శ్రీ రామకృష్ణ డయిరీ
179, విశ్వేశ్వర పురం,
బెంగుళూర్ 560 004
టెలిఫోన్: 63482

Dattaram RD 5



ఐటెక్స్ - మాట్ ఫినిష్ తిలకము
నాణ్యతను పరిశోధించి
వ్యత్యాసమును చూడండి.

ఐటెక్స్ మాట్ ఫినిష్ (EYETEX MATT FINISH) తిలకము మీ మృదువైన చర్మమునకు సరియైనది. మీ అందమును ప్రజ్వలింపజేయును. అనేకమైన మంచి రంగులలో, చర్మమునకు హాని కలగని మంచి సువాసన ద్రవ్యములతో జేయబడినది.

ఇది ఔషధములు మరియు అలంకార వస్తువుల యాక్ట్ మరియు రూల్స్ ప్రకారము - విజ్ఞాన పూర్వకముగా తయారుచేయబడినది.

ఒక్కొక్క ట్యూబులోను 50% ఎక్కువ తిలకము అదే ధరకు దొరుకుటచే చాల పొదుపైనది.




EYETEX REGD.

33 సంవత్సరముల అనుభవము వేరు విధముగ వుండుటకు వీలులేదు.

ARAVIND LABORATORIES MADRAS-600 033


# గోదారి-భద్రాద్రి

"ఏమొందుకమ్మా యిప్పుడు..." అంది గ్లాసు తాకకుండానే.

"పాంకీ, మజ్జిగ కూ— జాతితో సంబంధం లేదు కదండీ" అంది.

"అయ్యో! వింత మాటన్నావు తల్లీ... నాకా పట్టింపు లేవీ లేవని నీకు తెలియదా అమ్మా..." అంది అమాయకంగానే గ్లాసు చేతిలోకి తీసుకుంటూ.

"అలాగంటే గానీ మీరు త్రాగరండీ. మొగమాటం పడిపోతారు... అందుకని..." నవ్వింది, సుశీల.

"బాబూ! నువ్వెన్ని సార్లు భద్రాద్రి రాముణ్ణి చూసి వుంటావ్. చాలాసార్లా" అంది మజ్జిగ త్రాగి గ్లాసు ప్రక్కన పెడుతూ.

"చాలాసార్లు చూశానండి. ఉద్యోగం అక్కడే కదా...". పెర్మనెంటు వుద్యోగం రాక ముందు కొంతకాలము, భద్రాచలంలో తాత్కాలిక వుద్యోగం చేశాడు చైతన్య.

"నువ్వు చాలా అదృష్టవంతుడివి నాయనా" అంది మెరుస్తున్న కళ్ళతో.

"దైవ దర్శనం కూడా వొక అదృష్టమే నంటారా..." అడిగాడు చైతన్య. చైతన్య నాస్తికుడు కాదు. గాలిలో దీపం పెట్టి ఖర్మ సిద్ధాంతానికి వదిలేరకం కాదు.

"నిజమే బాబూ! క్షేత్ర దర్శనం కొంత మందికి పూర్వజన్మ పుణ్యఫలం వల్ల లభిస్తుంది. అది అందరికీ లభించదు బాబూ..." అంది గోదావరమ్మగారు బాధగా. ఆమె నుదుటి మీద ముడతలు జీవితంలో అనుభవాల రథచక్రాలు నడిచిన జాడల్ని గుర్తుకు తెచ్చాయి.

ఆ దంపతులకు ఆమె కోరిక తెలుసు. కానీ వారు యేం చేయలేరు. దిగువ మధ్య తరగతి కుటుంబ వ్యవస్థ వాళ్ళది.

చైతన్య, సుశీల కులాంతర వివాహం చేసుకున్నారు. అయిన వాళ్ళచేత బహిష్కరింపబడ్డారు. చైతన్య కొన్నివందలమైళ్ళ దూరం దూరంగా వచ్చేసి, పాలకొండ తాలూకాఫీసులో, గుమస్తా వుద్యోగం చేస్తున్నాడు. ఇద్దరు పిల్లలు ఆ దంపతులకు.

అనాథయిన సుశీల గోదావరమ్మగారిని మాతృమూర్తిగా భావిస్తుంది. కొత్తగా

ఆ యింట్లో దిగిన రెండు రోజులకే, ఆమె బిందెతో వెంకటాజా కోనేటిలో పంచినీళ్లు తీసుకుని వచ్చి యిచ్చింది. ఆ వూళ్లో నూతులు వున్నా త్రాగడానికి మాత్రం కోనేటి నీరునే ప్రతివాళ్లూ వాడతారు అలా పరిచయమైన గోదావరమ్మగారు, సుశీలకు చిన్న చిన్న పనులు సాయంచేస్తూ కష్టసుఖాలు చెప్పుకునేటంత ఆత్మీయురాలిగా మారింది ఆ చుట్టు పక్కల రెండుమూడు వీధులలో, అడిగిన వారికి నీటి బిందెల్ని మోస్తూ, వాళ్ల కష్టసుఖాలకు అవటం, వాళ్లిచ్చే ధనమో, పణమో తీసుకోవటం, ఆమె దైనందిన చర్య యాచన అనేది ఆమె జీవితంలో యెరగదు

వీధి మొదట్లో కన్న కూతురూ, అల్లుడు, వొక్క మనుమరాలు దగ్గర వుంటోంది అల్లుడు టీచరు వుద్యోగం చేస్తున్నాడు త్రాగుడు, వ్యభిచారం, పేకాట, తప్పించి పిల్లలకు పాఠాలు యెప్పుడు చెబుతాడో ఆ దేవ దేవుడికే తెలుసు అనారోగ్యంతో బాధ పడుతున్న కూతుర్ని, అల్లుడు త్రాగుడు మైకంలో తన్నకుండా, కోడి పెట్టలా కాపాడుకుంటూ, యింటి యింపెడు చాకిరీ రెక్కలు ముక్కలు చేసుకుని చేసేది మానసికమైన విశ్రాంతి మాత్రం, చైతన్య యింట్లోనే ఆమెకు లభ్యమయ్యేది

"ఏమిటి బాబూ! అంత ఆలోచిస్తున్నావ్ నేనేమయినా తప్పుగా అన్నానా..." అంది ఆమె నొచ్చుకుంటూ.

"అబ్బే అదేం లేదండి. మీ జీవితంలో చాలా కాలం గడిచిపోయింది. సుమారు యేభై అయిదేళ్లలోనూ మీరు భద్రాచలం చూడలేక పోయారా! అడిగానని యేమన కోకండి" అన్నాడు ఆమె ప్రశాంత వదనంలోకి చూస్తూ.

"యింతమించుగా నా జీవితంలో అవకాశం కొన్నిసార్లు వచ్చి మళ్లా అదృశ్యమైపోయింది బాబూ..." అంది గోదావరమ్మ గారు బాధగా.

"అంటే..." ప్రశ్నించింది, సుశీల.


"భాగ్య భోగాలు, సిరిసంపదలు యివి కొన్ని కోర్కెల్ని తీర్చలేవమ్మా! ఇందాక చెప్పానే ప్రాప్తం, అదీ వుండాలమ్మా మరి యెంతో భాగ్య భోగాలతో తులతూగే యింటికి వొక్కగా వొక్కర్తెగా పుట్టాను తల్లిని పోగొట్టుకున్నాను. పువ్వుల్లో పెరిగాను మా నాన్న రామ భక్తుడు రామ భజనలు చేయించేవాడు దాశరథి శతకంలో పద్యాలు శ్రావ్యంగా పాడేవాడు. రామ మందిరాలు కట్టించాడు రామాయణం హరికథను సంవత్సరంలో రెండుసార్లు మా గ్రామంలో జరిపించేవాడు స్వంత ఖర్చులతో సంతర్పణలు చేయించేవాడు సంవత్సరాని కోసారి భద్రాచలం వెళ్ళేవాడు

"రామ కథలో జీవనసారం యిమిడి వుందమ్మా ఏకపత్నీ వ్రతుడు స్థిత ప్రజ్ఞుడు పితృవాక్య పరిపాలనాశాలి, ధీశాలి, ధార్మిక చింతన, శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ... యివన్నీ సామాన్యుల్ని సహితం, మాన్యులిగా తయారు చేయగలిగే దివ్య సంజీవనులమ్మా. అనేవాడు రాముని ప్రసాదం పంచుతూ. అప్పుడే నా కన్నె హృదయంలో రాముని లాంటి సుగుణాలు గల భర్తను ప్రసాదించమని, ఆ భద్రాద్రి రాముణ్ని ప్రార్థిద్దామని కోరిక వుండేది మా నాన్నను అడిగాను తీసికెళ్లమని .."

"యేమన్నారు మీ నాన్నగారు..." సుశీల ఆత్రుతగా ప్రశ్నించింది. చైతన్య ఆమె వంక చూసాడు.

"ఈ సంవత్సరం చైత్ర మాసానికి నా రామకోటి పూర్తవుతుందమ్మా నిన్ను తప్పకుండా తీసికెడతాను..." అన్నాడు, చైత్రం రానే వచ్చింది నా హృదయం అనిర్వచనీయమైన ఆనందంతో పులకలు వేస్తోంది. యెప్పుడు చూస్తానా శ్రీరామ చంద్రుణ్ని. ఆ రాత్రే మా నాన్నకు విపరీతమైన జ్వరం వచ్చి మంచాన పడ్డాడు, చనిపోతానేమో నన్న భయంతో నా పెళ్లి చేసారు వారు ప్పుర్మద్రూపి వినయవంతులు ఒక రోజు మా నాన్న చనిపోతూ, తను పూర్తి చేసిన రామకోటిని భద్రాద్రి రాముని దివ్య చరణాల దగ్గరకు చేర్చమని వారితో చెప్పి, ఆఖరి శ్వాస విడిచారు..." గోదావరమ్మ కళ్లు తుడుచుకుంది ఆ దంపతుల కళ్లలో నీళ్లు తిరిగాయి చాలా కాలంగా పరిచయం వున్నా యిదే మొదటిసారి, ఆమె జీవితాన్ని వినడం. మళ్లా ఆమె ప్రారంభించింది.

వైవాహిక జీవితంలో నేను కట్టుకున్న కలలన్నీ భగ్నమై పోయాయి. ఆయనకు లేని వ్యసనమంటూ లేదు. ఆస్తి కరిగి పోయింది పట్టు పీతాంబరాలతో, నిక్షిప్తమైన రామకోటిలో మాత్రం, మా నాన్న ఆయన చెప్పిన రామచరిత్ర, భద్రాద్రి రాముడు, యివన్నీ నాకు అలవోకగా కన్పించుతూ వుండేవి పెళ్ళయిన కొత్తలో భద్రాద్రి రాముని సన్నిధి గుర్తు చేసాను ఆయనకు కానీ వాయిదా వేసారు యింకో సారి అడిగితే "మనకింకా పుణ్యక్షేత్రాలు చూడాల్సిన వయస్సు రాలేదులే" అని కసిరారు రామకోటి విషయం యెత్తితే చాలు కస్సుమనే వారు కొంత కాలానికి రామకోటిని చెదపురుగులు తినేసాయి. ఆ రోజున మా నాన్న పోయినపుడు గూడా అంత దుఃఖించలేదు నేను బళ్లో నుంచి వచ్చిన మా పెద్దబ్బాయి అడిగితే యేం



# గోదారి-భద్రాద్రి

చెప్పాలో చెప్పలేక పోయాము. ఆ తర్వాత వాడు అప్పుచేసి పుంచుకొన్న దానితో అన్ని క్షేత్రాలు తిరిగాడు. ఆయాసంతో ఆగింది. గోదావరమ్మ గారికి ఆ దృశ్యాలు కళ్ళు కడుతున్నాయి.

"మరి మీరు గూడా వెళ్ళాల్సింది ...." అంది సుశీల ఆమె అసహాయత మీద కోపం ప్రకటిస్తూ.

"కుదరలేదు. ఆ మాట అడిగానని వాళ్ళు హూనం చేసారు. యిలా జీవితమంతా చేయని నేరానికి శిక్షను అనుభవిస్తూ గడిపాము. అయితే అంత చీకటిలో మా ఆశా దీపాలు– మా అబ్బాయి, అమ్మాయి. యిది చాలదని పెద్ద శిక్ష విధించాడు దేవుడు. హఠాత్తుగా ఆయన పోయారు. దినవారాలు అయిపోయాయి. ఆ తర్వాత "అబ్బాయీ! నాన్నగారి అస్థికలు భద్రాద్రి వద్ద గోదావరిలో కలుపుదాం. ఆయన ఆత్మకు శాంతి లభిస్తుంది." అని అడిగాను.

"యిప్పటికే అప్పు చేసి దినకార్యాలు చేసాం కదా అమ్మా! మళ్ళా భద్రాచలం అంటే చూటలా చాలా డబ్బు వుండాలి యిక్కడే యే నాగావళిలోనో, వంశధారలోనో కలిపేద్దాం" అన్నాడు; మరి మాట్లాడలేక పోయాను ఆ తర్వాత మరి నాకవకాశం రాలేదు......" అంది దిగాలుగా.

"అమ్మమ్మా! యిక్కడున్నావా! నువ్వెక్కడికి వెళ్ళావోనని నాన్న అమ్మని తంటున్నాడు తొందరగా రా!" అంటూ మనుమరాలు రావటంతో ఆ ప్రసంగం అంతటితో ఆగి పోయింది ఆమె వెళ్ళిన వేపే చూస్తూ వుండిపోయారు, ఆదంపతులు.

గోదావరమ్మ గారు రెండు మూడు వీధుల కుటుంబాలలో అందరికీ నీళ్ళు తెచ్చి పెడుతూ తలలో నాలుకలా మెలిగేది. యేవరింట్లో యే పండుగ పున్నాలలోనూ, భజనలు జరిగినా భద్రాచల రామదాసు కీర్తనలు, త్యాగయ్య కీర్తనలు, కమ్మటి గొంతుకతో పాడేది. భార్య మాటలు విని స్వార్థంతో యింటి నుండి తన్ని తగిలేసి యింటికి రావొద్దు, యెక్కడో బ్రతకమని శాపించిన కొడుకు చర్యలూ, అత్తగారన్న గౌరవం లేకుండా బానిసకన్నా హీనంగా చూస్తున్న అల్లుడి ప్రవర్తన, భర్తకీ తల్లికీ మధ్య నలిగిపోతున్న కూతురు మనో వేదన, వీటన్నిటినీ ఆమె రామ సంకీర్తనంలో మర్చిపోయేది తన్మయురాలై య్యేది నీళ్ళ బిందెలకి వచ్చిన డబ్బు గూడా ఆమె కూతురికే యిచ్చేది.

యివన్నీ ఆ దంపతులు అంచెలంచెలుగా ఆమె జీవితం గురించి తెలుసుకున్నారు.

ఆ రోజు ఫస్టు తారీఖు ఉదయం పది గంటలకు గోదావరమ్మ సుశీల దగ్గరకు వచ్చింది.

"యిందమ్మా ఐదు రూపాయలూ వుంచు" అని యిచ్చింది సుశీల డబ్బాలెచ్చి అందులోవేసి లెక్క పెట్టింది

## జగతి చిత్రం

– పోతుకూచి సాంబశివరావు

ఆకాశం కాన్వాస్ పై
లేటి చెట్ల కుంచెలతో
జగతి చిత్రితోంది
అటువైపు అస్తమిస్తున్న సూర్యబింబాన్ని
ఆరగిస్తున్న రంగుల మబ్బుల సాలిగూళ్ళు,
ఇటువైపు విడుగుతున్న
చంద్రవంకను అలంకరిస్తున్న చుక్కలు,
అప్పుడే కురిసిన వానచినుకుల
వెలుగు కిరణాల వక్రీకరణలో ఏర్పడిన
ఇంద్ర ధనుస్సు
ఆ ఇద్దరినీ కలుపుతోంది.
ఈ జగతి చిత్రానికి
మానవుడు ఇచ్చిన అవార్డును
దేవుడు బహూకరిస్తున్నాడు.

"మొత్తం యిప్పటికి ... రూపాయలయింది" అని సుశీల, గోదావరమ్మ చేతిలో మిగిలిన నోట్లు చూసి..

"మరో పది రూపాయిలివ్వండి. డబ్బు కొంచెం యెక్కువ అవుతుంది" అంది నవ్వి

'అమ్మ బాబోయ్! యింకేమయినా వుందమ్మా! మా అమ్మాయి ప్రాణం హూనమై పోదూ, మా అల్లుడికి అన్నీ లెక్కే. యిది ... మరో రెండు బిందెలు ఎక్కువ పోస్తున్న డబ్బు..." అంది, తిరిగి బిందె హడావుడిగా భుజాన పెట్టుకుంటూ. కనీసం వచ్చే సంవత్సరమైనా భద్రాచలం ప్రయాణానికి ఆమె ప్రయత్నంకు సుశీల యిచ్చిన సలహా కానీ ఆ మర్నాడు సాయంకాలానికి వచ్చి పదిహేను రూపాయలు అడిగింది

"యెందుకండీ ..." అంటూనే యిచ్చింది సుశీల.

"యేం. చెప్పనమ్మా! యింట్లో బియ్యం గింజలు లేవు అమ్మాయికేమో వొళ్ళెరుగని జ్వరం అల్లుడు గారెక్కడికి వెళ్ళారో తెలియదు .." అంటూనే తొందరగా వెళ్ళిపోయింది.

ఆ రాత్రి భర్తకి విషయం చెప్పింది, సుశీల చైతన్య నిట్టూర్చాడు

"బ్రతికినంత కాలం బ్రతకడు మనం లాగా. ఆ జీవితంలో యిప్పటి నుండీ ఆమె రేపో మాపో భద్రాచలం వెళుతున్నట్టుగానే అనుభూతి చెందుతోంది కానీ ఆ కోర్కె తీరడానికి యెన్నో అడ్డంకులు. పైగా ఆమెకు చూపులో గూడా పటుత్వం తగ్గిపోతోంది..." అంది జాలిగా

"నిజమే. ప్రయోజకుడైన కొడుకు, అల్లుడూ వుండి గూడా ఆమెకీ పాట్లు.." అన్నాడు చైతన్య ఆలోచిస్తూ

"యేమండీ! మనం గూడా భద్రాచలం బయల దేరి ఆమెను మనతోపాటే తీసికెళ్దాం..." అంది

"సరిగ్గా నీలాగే నాకు ఆలాంటి ఆలోచనే వచ్చింది కానీ యిలా మన ఆర్థిక పరిస్థితులు నీకు తెలుసు కొడుకు ... గాని మా అమ్మకీ నాన్నకీ ... పం... వేడుకలేదు వాళ్ళకు పంపాల్సిన డబ్బు పంపించికదా! మిగిలినదాంతో మనం కాలక్షేపం చేస్తున్నాం. ఆలోచిద్దాం. యింకా చాలా టైముంది కదా..." అన్నాడు

"కాదండీ! యింకా చాలా ... డబ్బు ... వెళ్దాం..." అంది ... చైతన్య అంగీకరించాడు

* * *

సుశీల దగ్గర ఆమె దాచిన డబ్బు సుమారు ఏభై రూపాయలు దాటిపోంగా పుష్యమాసం వచ్చేసింది. ... బడికెళుతున్న సుశీల పిల్లని ... బండి కిందబడి నలిగి పోవాల్సిన పరిస్థితిలో గోదావరమ్మ రక్షించింది దాని మూలంగా, ఆమె మోచేయి అంతా కంకర రోడ్డు మీద పడి గీరుకు పోయి బాగా దెబ్బ తగిలింది.

"మీరు పది రోజులు విశ్రాంతి తీసు

కోండి'' అన్నాడు చైతన్య ఆమెకు తగిలిన దెబ్బలకు, ఆయింటుమెంటు యిస్తూ కృతజ్ఞతతో.

''యెందుకు వాయనా తగ్గిపోతుంది ముందుకు ప్రయాణం గూడా వుంది కదా నా రాముడు అన్ని బాధలు తగ్గించేస్తాడు'' అంది మందు పెట్టుకుంటూ నిజమే! ఆమె అనుకున్నట్లుగా మరో పది రోజులలో గాయం మానిపోయింది

ఫాల్గుణమాసం చివరి రోజులు వచ్చేశాయి. ఆ రోజు సాయంకాలం ఆనందంగా వుంది గోదావరమ్మ.

సుశీల పూజా మందిరంలో దీపం వెలిగించింది.

''యెంతయిందమ్మా నా డబ్బు...''

''వందరూపాయిలయిందండి...'' అంది. ఆశ్చర్యపోయింది.

''గత నెలలో యేభై అని చెప్పావు...'' అనుమానంగానే అడిగింది.

''పొరపాటున లెక్క చూసానండి...''

''అంతేకదా! మీరుగానీ, యేమీ డబ్బు వేయలేదు కదా! చెప్పమ్మా నేస్తే యెంతయిందో చెప్పు.'' అంది.

వాస్తవానికి కొంతడబ్బు సుశీల వేసింది. చాలా ఆత్మాభిమానం గల స్త్రీ మూర్తి ఆమె.

''లేదండీ! అది సరేగానీ మనం యెప్పుడు బయల్దేరుదా మంటారు..'' మాట మార్చింది, సుశీల

''ఆ విషయం మాట్లాడుదామనే వచ్చేనమ్మా! అబ్బాయి యింకా రాలేదా!'' అంది, ఆప్యాయంగా. యిదివరకే చెప్పింది సుశీల ప్రయాణం గురించి.

''ఆయన, నేనూ మాట్లాడుకున్నాం. మీ వీలును బట్టి ఆయన శెలవు పెడతారు...''

''చైత్ర శుద్ధ తదియనాడు బయల్దేరదాం తల్లీ! మీ మూలకంగా నాకు రాముడు క్షేత్రదర్శనం ప్రసాదించాడు తల్లీ. యింకా వాళ్లని అడగాలి'' అంది. ఆమె కన్నులు చెమర్చాయి. అప్పుడే వచ్చాడు చైతన్య కెంపు నుండి ఆమె మాటలు విన్నాడు ఆవిడ ప్రాణం, రామదర్శనం కోసం యెంత ఆరాటపడి పోతోందో! ప్రతిరోజూ రాత్రి సుశీల ద్వారా ఆమె గురించి చైతన్య చాలా వింటాడు.

''మీ వాళ్లతో మాతో మీరు వస్తున్నట్లుగా చెబుతానండీ.'' అన్నాడు బ్రీఫ్‌కేస్ టేబిలు మీద పెడుతూ.

''వొదు బాబూ! నేనే చెబుతాను'' అంది లేసూ. సాయంకాలం మరీ చీకటి పడితే ఆమెకు మసకగా కనిపిస్తుంది.

* * *

ఉదయం పదయినా గోదావరమ్మ గారు రాకపోతే సుశీల వెళ్లింది. కానీ గుమ్మం ముందు ఆగిపోవాల్సి వచ్చింది లోపల పెద్ద కేకలు విన్పించాయి.

''వాళ్లు రమ్మనటం, యీమెగారు భద్రాచలం ప్రయాణం కావటం బాగానే వుంది. ముసలి కాలంలో మతిభ్రమించి చరిస్తున్నది'' అరుస్తున్నాడు అల్లుడు.

''నువ్వెళ్లిపోతే నేను యిక్కడ పని చేసుకోగలనే అమ్మా, అసలే నా వొంట్లో బాగులేదు. మీ అల్లుడుగా రప్పుడే చిర్రుబుర్రు లాడుతున్నారు ఆలోచించమ్మా'' అంది కూతురు గాద్గదికంగా, అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతూ

''ఊరు పొమ్మంటోంది. కాడు రమ్మంటోంది. యెన్ని రోజులమ్మా వొక్క నాలుగు రోజులే కదా జీవితంలో యేం సుఖానికి నేను నోచుకోలేదమ్మా' యిది ఆఖరి కోరికమ్మా..'' బ్రతిమాలుతోంది గోదావరమ్మ కూతుర్ని దీనంగా.

''యేమో! నాకేం తెలియదు నాలుగు రోజులు కావు కదా. నాలుగు క్షణాలు ఆమె గారు, యీ వూరు విడిచి వెళ్లగూడదు. వెడితే నీ వొళ్ళు హూనమై పోతుంది. నిన్ను పిల్లనీ యింట్లోంచి గెంటించేస్తాను. అయినా వాళతో వెళ్లడమేమిటి వాళ్ళిద్దరూ వేరే జాతులవాళ్ళు. కొంత గ్రంధం నడిపి పెళ్లి చేసుకున్నారు ఈ ముసల్దాన్ని అడ్డు పెట్టుకొని యింకా యేం చేయా లనుకుంటున్నారో'' అల్లుని గృహ గర్జన.

''సుశీలరక్తం ఆ మాటలకు వురకలెత్తి పోయింది యీ విషయం భర్తతో చెబితే పరిణామం వేరుగా వుంటుంది. కానీ నిగ్రహించుకుంది.''

మొక్క అందంగా, ఏపుగా పెరగడానికి సారవంతమైన నేల, గాలీ, వెలుతురూ, నీరూ కావాలి మధ్య తరగతి కుటుంబాలు మానవత్వంతో, సంస్కారంతో బాగుపడా లంటే యేం కావాలి! ఈ వ్యవస్థ యెలా ఉద్ధరింపబడాలి.. యీ ప్రశ్నలు యింటికి వచ్చిన సుశీల మెదడులో విపరీతంగా ప్రతిధ్వనిస్తున్నాయి సమాధానాల్ని వెతుకుతూ!


గంట పోయిన తర్వాత...

''యివాళ కొంత ఆలస్యమైందమ్మా'' అంటూ నీళ్ల బిందె తెచ్చి పోసింది. సుశీల మౌనంగా వుండటం చూసి,

''యేం తల్లీ అలా వున్నావ్, వొంట్లో బాగులేదా'' అంటూ దగ్గరికి వచ్చి నుదుటి మీద చెయ్యి వేసింది.

''యేం లేదండీ!'' అంది లేచి కళ్ళు తుడుచుకుని.

''అమ్మాయి మన్నేమనుకోవంటే వొక



టడుగుతాను. నేను దాచుకున్న డబ్బు అంతా కావాలమ్మా''

సుశీల అప్రతిభురాలైంది.

'మరి మన ప్రయాణమో..'

''ఈ సంవత్సరం రాలేనమ్మా! అల్లుడిగార్కి రెండు నెలలుగా జీతాలు రాలేదట. యింట్లో ఖర్చులు, నా కూతురు మందుల ఖర్చులు అందుకని.. వచ్చే సంవత్సరం చూసుకుందాం తల్లీ'' అంది బాధ నణచి పెట్టుకున్న స్వరంలో నిరాశగా

''మీరేం దాచకండి ఉదయం నేనంతా విన్నాను' అంది సుశీల. గోదావరమ్మ గారి నోట మాట రాలేదు ''నీ మనస్సు యెక్కడ బాధపడుతుందో నని నిజం చెప్పలేక పోయానమ్మా! యిప్పుడేమో ఈ ప్రయాణం కోసం దాచుకున్న డబ్బు విషయం అల్లుడికి చెపితే, అది తేనమ్మనమని అంటూ దాన్ని కొడుతున్నాడు. మీకు నానా మాటలు అన్నందుకు నేను మీ దంపతులకు క్షమాపణ చెప్పుకుంటున్నాను!'' అంది కన్నీళ్లు పెట్టుకుంటూ సుశీల రెండు చేతులూ పట్టుకొని.

''మమ్మల్ని యేమన్నా బాధపడమండీ! మేం వాటికి తీలంగా ఫెరిగాం. కానీ మీ చిరకాలపు కోరిక..''

''యేం చేస్తాం తల్లీ! వృద్ధస్యావత్ చింతా నక్తః రాముడిదే ప్రసాదించాడు నాకు'' అంటూ డబ్బు తీసుకుని వెళ్ళిపోయింది.

మంచిగంధం లాంటి మనసు గల మనిషి. వీధిలో అందరి కష్టసుఖాలు తన కష్టసుఖాలుగా భావించి సహాయపడే కరుణాత్మకమైన హృదయంగల మానవతా మూర్తి, ఆమె చిరకాల కోరిక తీరే సమయంలో యెలాంటి అవరోధం వచ్చిందో! యెలాగైనా అల్లుడికి నచ్చచెప్పి సుశీలా, చైతన్యలు యిద్దరూ అనుకున్న రోజున ఆమెను భద్రాచలం తీసికెళ్ళాలనే నిర్ణయానికి వచ్చారు ఆ రాత్రి.

* * *

అర్ధరాత్రి తలుపు కొడుతూంటే, సుశీల కళ్లు నులుము కుంటూ తలుపు తెరచింది. యెదురుగా గోదావరమ్మగారి కూతురు.

''మా అమ్మగారికి గుండె నొప్పి వచ్చింది. డాక్టరుగారు వచ్చారు. పరిస్థితి బాగులేదు. అర్జంటుగాయిఁజక్షన్లు కొనాలి. ఒక వంద రూపాయలుంటే యివ్వండి అప్పుగా..'' అంది గాద్గదికంగా.

''అరె! నిన్నటివరకూ బాగానే వున్నారే'' అంది అప్రయత్నంగా పెట్లో డబ్బు తీసి యిస్తూ.

ఆమె వెనకాతలే చైతన్యా, సుశీలా వెళ్లారు విద్యుద్దీపం వెలుగులో చిరిగిన బొంత మీద గోదావరమ్మగారు అచేతనంగా పడివుంది. ఆమె మూతి వంకరపోయింది

''యేమండీ యెలావుంది?'' ఆమె నుదుటి మీద చైతన్య చెయ్యి వేసాడు.

## సమానత్వం

పుట్టినప్పుడు వాడు మేడలో
నేను చెట్టు నీడలో
ఊరి బళ్ళో వాడు ముందు
నేను వెనుక
ఉద్యోగంలో వాడు పైన
నేను క్రింద
పోయింతర్వాత మాత్రం
వాడూ నేనూ ప్రక్క ప్రక్కనే!

— ఉపద్రష్ట సాయి

అంతవరకూ అచేతనంగా పడివున్న ఆమె కళ్లు తెరచింది. ఆమె మాట్లాడాలను కుంటోంది. చైతన్య, సుశీలల కన్నీరును చూసింది

''యెందుకర్రా, నామీద పెంచుకున్న మమతాను బంధాలు తెగిపోతున్నాయని బాధపడి కన్నీరు కారుస్తున్నారా?...'' అన్నట్టు గా వుంది ఆమె చూపు.

''రామభద్రుడా! ఆమెను రక్షించు. ఆమెను నీ దివ్యచరణాల సందర్శన భాగ్యం కల్పించు. మనస్సులోనే సుశీల ప్రార్థించింది. గోదావరమ్మగారు యేదో మాట్లాడాలను కుంటోంది. ఆమె గుండె గొంతులో ... గొంతు గుండెలలో... రామ... రామ శబ్దం కొట్లాడుతోంది. కొన్ని క్షణాల తర్వాత అదీ మానేసింది. అంత వెలుగులోనూ చీకటి వ్యాపించింది

చన్నలాంటి మనసు గల ఆ మానవ మూర్తి కరిగిపోయింది. గోదారి ఎం పోయింది. తెల్ల వారింది. ఆమె అం క్రియలకు నాలుగు వీధుల జనం వచ్చా చైతన్య శ్మశానం వరకూ పాడె కదిలాడు.

''ముందుకు ప్రయాణం పుం నాయనా. నా రాముడు అన్ని బాధలుతగ్గి స్తాడు...'' ఆమె ఆరోజు అన్న మాట అతని గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నాయి నిజమే ఆమెకు యింకేం బాధలు లేక భవబంధాల నుండి విముక్తురాలైంది.

* * *

చైత్ర శుద్ధ నవమి, ముందు రో రాత్రికి చైతన్య, సుశీలా భద్రాచల చేరుకున్నారు. రైల్లో గోదావరమ్మగా తలపులూ, పాటలూ యిద్దరినీ ముట్టు ముట్టాయి. సుశీలకు మాత్రం భర్త హఠాత్ప్రయాణం ఆశ్చర్యమే కలిగించింది అయినా యేమీ అడగలేదు. ముందురో సుశీల మెడలోవున్న బంగారు పుస్తెలతాడు అడిగి తనఖా పెట్టి డబ్బు తెచ్చాడు చైతన్య

తెల్లవారింది సుశీలా, చైతన్య లిద్దరూ గౌతమీ నదీ తీరం చేరుకున్నారు. స్నానం చేసారిద్దరూ. చైతన్య ఒడ్డుకు వెళ్ళి జిప్ బేగ్‌లో వాసిన కట్టిన మృణ్మయ పాత్ర తెరచి, అందులోని అస్థికల్ని, చితాభస్మాన్ని కన్నీటితోనే గౌతమీ నదిలో కలిపాడు...

శ్రీరామ సీత గాగ, నిజసేవక
బృందము, వీరవైష్ణవ
చార జనంబు గాగ, విరజానది
గౌతమిగా, వికుంఠము
న్నారయ, భద్రశైల
శిఖరాగ్రము గాగ వసించు చేతవ
ద్వారకుడైన విష్ణుడవు
దాశరథీ కరుణా పయోనిధీ!

గోదావరమ్మగారి కిష్టమైన పద్యం— గౌతమీ నదీ జలాలపై ప్రయాణిస్తూ కరుగుతున్న చితాభస్మం నుండి వినిపిస్తున్నట్లుగా అనుభూతి పొందారా దంపతులు.

''బ్రతికి వుండగా మీ కోర్కె తీర్చలేక పోయాం. తల్లీ మీ ఆత్మకు ఉత్తమగతులు ప్రసాదించమని ఆ రామభద్రుడితో మొర పెట్టుకుంటాం'' అంటూ అనుబంధ బంధితులైన సుశీల, చైతన్య లిద్దరూ భక్తితో నమస్కరించారు.